W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

18-3-2025



## భద్రాచలం వైభవంపై రాజ్యసభలో ప్రస్తావన

- తెలంగాణ రైల్వే అభివృద్ధిపై గంభీర చర్చ
- ప్రయాణీకుల సౌకర్యాల పెంపుకు నిధుల అవసరం
- రైల్వే ఆసుపత్రుల సేవలు మెరుగుపరచాలి
- ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

10





## అక్షర చిట్ ఫండ్ ఘరానా మోసం

**రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల కుంభకోణం.?**

- రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న బాధితులు
- ఖమ్మంలో 500 లకు చేరిన బాధితుల సంఖ్య
- కేవలం ఖమ్మంలోని 25 కోట్లకు పైగా మోసం
- ప్రభుత్వ ఉద్యోగుల బంధువులే ఏజెంట్

02

# నెల్లూరికే కమలాసనం

## ఖమ్మం బీజేపీ కొత్త సారధి

ఖమ్మం, మహా

కమలం.. ఖమ్మంలోనూ ఇక తగ్గేదెలే అంటోంది. ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ సరికొత్త వ్యూహంతో సై అంటోంది. ఖమ్మం జిల్లాలో బీజేపీ స్థితి మెరుగుపడాలంటే నాయకత్వంలో మార్పు తప్పనిసరి అన్న నిర్ణయానికి వచ్చిన అధిష్టానం దూకుడు, వ్యూహం కలగలిసిన నేత చేతికి పగ్గాలు అప్పగించింది. నెల్లూరి కోటేశ్వరరావు ను ఖమ్మం జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా ప్రకటించడం ద్వారా పార్టీ కొత్త శకాన్ని ప్రారంభించింది. నెల్లూరి కోటేశ్వరరావు బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కాబోతున్నాడంటూ మహా పత్రిక రెండుమాసాల ముందుగానే చెప్పిన విషయం విదితమే. ఇపుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి దానిని నిజం చేస్తూ నిర్ణయాన్ని ప్రకటించారు. తాజా నియామకంతో మహా ఫస్ట్ అనే అంశం మరోసారి రుజువైంది.



### ఆర్ఎస్ఎస్ నేపథ్య నేత - గడ్డపై మద్దతు పెంచే లక్ష్యం

నెల్లూరు కోటేశ్వరరావు 2012లో ఆర్ఎస్ఎస్‌లో చేరి, అనేక శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసి, 2021-22 వరకు క్రమశిక్షణతో పార్టీ కోసం సేవలు అందించారు.

2015-17: బీజేపీ మండల కో-కన్వీనర్

2017-22: ఖమ్మం జిల్లా విస్తారక బాధ్యతలు

2022: వైరా అసెంబ్లీ కన్వీనర్

2023: ప్రజా గోసా - బీజేపీ భరోసా బైక్ ర్యాలీ నిర్వహణ

02

06



## 48 ఫోన్లు రికవరీ

### వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్

పోగొట్టుకున్న 48 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను సి ఈ ఆర్ ఐ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు.



# నెల్లూరికే కమలాసనం

## ఖమ్మం బీజేపీ కొత్త సారధి

- ముందే చెప్పిన మహా
- ఉత్కంఠకు తెరదించిన అధిష్టానం
- కమల సైన్యంలో కొత్త జోష్

**ఖమ్మం - మహా:** కమలం.. ఖమ్మంలోనూ ఇక తగ్గేదెలే అంటోంది. ఖమ్మం జిల్లాలో భారతీయ జనతా పార్టీ సరికొత్త వ్యూహంతో సై అంటోంది. ఖమ్మం జిల్లాలో బీజేపీ స్థితి మెరుగుపడాలంటే నాయకత్వంలో మార్పు తప్పనిసరి అన్న నిర్ణయానికి వచ్చిన అధిష్టానం దూకుడు, వ్యూహం కలగలిసిన నేత చేతికి పగ్గాలు అప్పగించింది. నెల్లూరి కోటేశ్వరరావు ను ఖమ్మం జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా ప్రకటించడం ద్వారా పార్టీ కొత్త శకాన్ని ప్రారంభించింది. నెల్లూరి కోటేశ్వరరావు బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు కాబోతున్నాడంటూ మహా పత్రిక రెండుమాసాల ముందుగానే చెప్పిన విషయం విదితమే. ఇపుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి దానిని నిజం చేస్తూ నిర్ణయాన్ని ప్రకటించారు. తాజా నియామకంతో మహా ఫస్ట్ అనే అంశం మరోసారి రుజువైంది.

### అధిష్టానం ముందుగానే నిర్ణయం

ఖమ్మం జిల్లా అధ్యక్ష పదవి కోసం అనేక మంది ఆశావాహులు పోటీ చేసినా, అధిష్టానం మాత్రం నెల్లూరి వైపే మొగ్గుచూపింది. ఎన్నికల ప్రక్రియ చివరి దశకు వచ్చినప్పుడు కూడా ఇతర అభ్యర్థులు చివరి ప్రయత్నాలు చేసినప్పటికీ, నెల్లూరి అనుభవం, రాజకీయ ప్రస్థానం, క్షేత్రస్థాయిలో పని చేసిన తీరు అధిష్టానాన్ని ఆయన వైపుకు తిప్పాయి.

### బీజేపీకి పటిష్టమైన నాయకత్వం

తెలంగాణలో బీజేపీ పటిష్టంగా నిలదొక్కుకోవాలంటే ప్రతి జిల్లాలో సమర్థవంతమైన నాయకత్వం అవసరం. ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా నెల్లూరిని ఎంపిక చేయడం ద్వారా పార్టీ భవిష్యత్తును ముందుగానే ప్రణాళికబద్ధంగా రూపొందించేందుకు అధిష్టానం కృషి చేస్తోంది.

### ప్రజలతో అనుబంధం పెంచిన నేత

నెల్లూరు రాజకీయ ప్రస్థానం కేవలం పార్టీ కమిటీలలో పనిచేసి, పదవులను అందుకున్నదేగాక, ప్రజా సమస్యలపై పోరాడినది. ముఖ్యంగా పోడు భూముల సమస్యపై నిరంతర ఉద్యమం నడిపి, ప్రజా మద్దతును పొందాడు. గ్రామస్థాయిలో కార్యకర్తలను సమీకరించి, పార్టీ బలోపేతానికి కీలకమైన మార్గదర్శకుడిగా ఎదిగాడు.

### పక్కాగా అడుగులు

ఎన్నిక ప్రక్రియలో చివరి నిమిషం వరకు ఉత్కంఠ నెలకొన్నప్పటికీ, "మహా పత్రిక" ముందుగా ఊహించినట్లుగానే నెల్లూరి కోటేశ్వరరావుకు పార్టీ అధిష్టానం పట్టాభిషేకం చేసింది. జనవరి 1న "మహా పత్రిక" ప్రచురించిన "నెల్లూరికే ఖమ్మం కమలం" శీర్షికలోనే ఈ నిర్ణయానికి బీజం పడింది. అసలు పార్టీ అధిష్టానం, రాష్ట్ర కమిటీ గత సంవత్సరం నుంచే ఈ మార్పును తలపెట్టింది. అయితే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పాత నాయకత్వాన్ని కొనసాగించడం అవసరమని భావించి నిర్ణయాన్ని ఆలస్యం చేసింది. అయితే ఇప్పుడు ఖమ్మం జిల్లాలో బీజేపీ బలపడాలంటే కొత్త ఆలోచనలతో, నూతన వ్యూహాలతో ముందుకు వెళ్లే నాయకత్వం అవసరం అని పార్టీ స్పష్టంగా అర్థం చేసుకుంది. ఈ నేపథ్యంలోనే ఆర్ఎస్ఎస్ చరిత్ర నుంచి వచ్చిన, బీజేపీ గడ్డపై ఎదిగిన, క్షేత్రస్థాయిలో పోరాటం చేసి మద్దతు సంపాదించిన నెల్లూరికి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.

### ఆర్ఎస్ఎస్ నేపథ్య నేత -గడ్డపై మద్దతు పెంచే లక్ష్యం

నెల్లూరు కోటేశ్వరరావు 2012లో ఆర్ఎస్ఎస్‌లో చేరి, అనేక శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసి, 2021-22 వరకు క్రమశిక్షణతో పార్టీ కోసం సేవలు అందించారు.

**2015-17:** బీజేపీ మండల కో-కన్వీనర్
**2017-22:** ఖమ్మం జిల్లా విస్తారక బాధ్యతలు
**2022:** వైరా అసెంబ్లీ కన్వీనర్
**2023:** ప్రజా గోసా - బీజేపీ భరోసా బైక్ ర్యాలీ నిర్వహణ

### ఖమ్మం జిల్లాలో కమలం వ్యాప్తి

**ఖమ్మం జిల్లాలో బీజేపీ మరింత బలపడాలంటే గ్రామస్థాయిలో కార్యకర్తలను సమీకరించడంతో పాటు, యువతను ఆకర్షించడానికి ప్రత్యేక కార్యాచరణ అవసరం. ఈ క్రమంలో నెల్లూరు తన కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. పార్టీని పటిష్టం చేసేందుకు, మిగతా పార్టీల బలాన్ని ఎదుర్కొనేలా బీజేపీని తీర్చిదిద్దేందుకు కొత్త ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కొత్త అధ్యాయానికి తెరతీసిన అధిష్టానం నెల్లూరి ఎన్నిక ఖమ్మం జిల్లాలో బీజేపీ పునర్నిర్మాణానికి ఒక కీలక మలుపు. రాష్ట్ర స్థాయిలో బీజేపీ బలం పెంచేందుకు, భవిష్యత్తులో ఎన్నికలకు గట్టి వ్యూహాలతో సిద్ధమవ్వాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మరి నెల్లూరి నాయకత్వంలో ఖమ్మం కమలం ఎంత వరకు విజయ రథాన్ని ముందుకు సాగించగలదో కాలమే నిర్ణయించాల్సి ఉంది.**

03
FOLLOW: @ANNTELUGU
18-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు




- రాష్ట్రవ్యాప్తంగా వేల కోట్ల కుంభకోణం.?
- రాష్ట్రంలో రోజురోజుకు పెరుగుతున్న బాధితులు
- ఖమ్మంలో 500 లకు చేరిన బాధితుల సంఖ్య
- కేవలం ఖమ్మంలోని 25 కోట్లకు పైగా మోసం
- ప్రభుత్వ ఉద్యోగుల బంధువులే ఏజెంట్

# అక్షర చిట్ ఫండ్ ఘరానా మోసం

## బ్యాంకు ఖాతాలు ఖాళీతో చెక్కుల బౌన్స్ ■ రియల్ ఎస్టేట్ వ్యాపారం నెపంతో మోసం

**ఖమ్మం - మహా:** దేశంలో ఎన్నో ఆర్థిక మోసాలు చోటుచేసుకున్నా, ప్రజలు నమ్మకం అనే పదాన్ని వదులుకోలేకపోతున్నారు. అదే నమ్మకాన్ని ఆసరాగా తీసుకుని అక్షర చిట్ఫండ్ లాంటి సంస్థలు లక్షలాది మంది జీవితాలను చిదిమేస్తున్నాయి. తక్కువ పెట్టుబడికి భారీ లాభాలు అంటూ ఊదరగొట్టి, అమాయకుల ఆదాయాన్ని ఆకర్షించిన ఈ సంస్థ, చివరకు వారి జీవితాలను ముద్దబొడిపేలా చేసింది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో మాత్రమే 500 మందికి పైగా బాధితులు చిట్ ఫండ్ రిజిస్ట్రార్‌ను ఆశ్రయించడం, మొత్తం రూ. 25 కోట్ల మేర నష్టపోయినట్లు నమోదైన ఫిర్యాదులు ఈ మోసం తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఇది కేవలం ఖమ్మం జిల్లాకు పరిమితం అయిన సమస్య కాదు. రాష్ట్రవ్యాప్తంగా పదివేల కోట్ల రూపాయలకు పైగా ఈ చిట్ఫండ్ సంస్థ దోచుకున్నట్లు సమాచారం.మోసాన్ని మరింత గంభీరంగా చేసే విషయం ఏమిటంటే, ఈ స్కామ్ వెనుక ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వారి బంధువుల పేర్లపై ఏఎంసీలు తీసుకుని, పెద్ద మొత్తంలో ప్రజల నుంచి డబ్బు సేకరించి, అధిక లాభాల ప్రలోభంలో ముంచారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. చెక్ బౌన్స్ అవడం, ఖాతాల్లో డబ్బు లేకపోవడం, ఆఫీసులు మూసివేయడం - ఇలా ప్రతి మోసపోయిన పెట్టుబడిదారుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడిపోయాడు. తమ జీవిత పొదుపును కోల్పోయిన బాధితులు న్యాయం కోసం ప్రభుత్వాన్ని ఆశ్రయించగా, ఇప్పటికీ ఎటువంటి సరైన చర్యలు లేవు. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది ప్రజలను మోసగిస్తూ, కోట్లాది రూపాయలు చేతివాటం చేస్తూ, ప్రభుత్వానికి సైతం నొప్పిగా మారిన అక్షర చిట్ఫండ్ స్కాం ఇప్పుడు సంచలనంగా మారింది. పదేళ్లుగా మెల్లగా సాగుతూ, ప్రజలను నమ్మకంలో పెట్టుకుని పెరిగిన ఈ సంస్థ ఇప్పుడిక బంధాలు తెంచుకుని నిలదొక్కుకునే మార్గం లేకుండా పోయింది. తక్కువ పెట్టుబడికి ఎక్కువ లాభాలు అనే వాగ్దానం చేస్తూ లక్షల మందిని ఈ మాయా వలలో పడేసిన అక్షర సంస్థ, చివరకు ఆందోళనకరమైన స్థాయికి చేరుకుంది.

### ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయంతో మోసాన్ని ముడిపెట్టిన వ్యవస్థ

ఈ స్కామ్ వెనుక ప్రభుత్వ ఉద్యోగుల ప్రమేయం కూడా గట్టిగా ఉన్నట్లు వెల్లడవుతోంది. నేరుగా తమ పేర్లపై కాకుండా, బంధువుల పేర్లను ఉపయోగించి ఏజెన్సీలు తీసుకుని, పెద్ద ఎత్తున పెట్టుబడిదారులను ఆకర్షించేలా ఈ ఉద్యోగులు వ్యవహరించారని ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ ఉద్యోగుల హోదాను బలంగా వాడుకుని, కంపెనీకి ఖాతాదారులను చేర్పించి, కమిషన్ కోసం లాభదోపిడీ చేసినట్లుగా స్పష్టమవుతోంది. ప్రజల నమ్మకాన్ని అస్త్రంగా మార్చుకుని, నమ్మకంగా వ్యవహరించేవారే మోసగాళ్లుగా మారడం అత్యంత దిగ్భ్రాంతిని కలిగించే అంశం.

### బాధితులకు న్యాయం దక్కుతుందా?

ఇలాంటి భారీ మోసాలకు పాల్పడిన సంస్థలపై ప్రభుత్వం ఎప్పుడు చర్యలు తీసుకుంటుందనేది ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే వేలాది మంది ఈ మోసానికి బలైపోయినా, సంబంధిత యాజమాన్యాన్ని అరెస్టు చేయలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాధితులు తమ పెట్టుబడులను తిరిగి పొందే మార్గం ఏమిటనే విషయమై స్పష్టత లేదు. ప్రభుత్వం రంగంలోకి దిగి, బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని, తక్షణమే సంస్థ ఆస్తులను స్వాధీనం చేసుకుని వారికి తిరిగి చెల్లింపులు జరపాలని డిమాండ్ పెరుగుతోంది.

### ఖమ్మంలో భారీగా మోసపోయిన అమాయకులు

ఖమ్మం జిల్లాలో 500 మందికి పైగా బాధితులు ఇప్పటికే చిట్ ఫండ్ రిజిస్ట్రార్ వద్ద ఫిర్యాదు చేశారు. వీరందరికీ దాదాపు రూ. 25 కోట్ల మేరకు డబ్బు రావాల్సి ఉన్నట్లు నమోదైన ఫిర్యాదుల ద్వారా తెలుస్తోంది. నెలల తరబడి హామీలతో బురిడీ కొట్టించిన సంస్థ, చివరకు డబ్బులు చెల్లించలేని స్థితిలోకి వెళ్లిపోయింది. “పిల్లల చదువు కోసం, కూతురి పెళ్లి కోసం కూడబెట్టిన సంపాదన క్షణాల్లో మాయమైంది. జీవితంలో ఇంత పెద్ద మోసం ఎప్పుడూ ఎదురుకాలేదు” అని బాధితులు తమ వేదనను వ్యక్తం చేస్తున్నారు.

### చెక్ బౌన్స్, ఖాతాల్లో నగదు లేకపోవడంతో బాధితులు కన్నీరు

చిట్ఫండ్ నిర్వాహకులు తమ ఖాతాలను ఖాళీ చేసి, ఖాతాదారులకు చెక్కులు ఇచ్చినా అవి తిరస్కరించబడ్డాయి. బ్యాంకుల్లో చెక్కులను జమ చేయగానే “ఫండ్స్ ఇన్‌సఫీషెంట్” అని ముద్ర పడిపోవడం, బాధితులను తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టింది. కొందరు బ్యాంకు లావాదేవీలే చేయలేని పరిస్థితిలో ఉంటే, మరికొందరు రుణాలతో నిండిపోయి జీవించలేని స్థితికి చేరుకున్నారు. ప్రతి కుటుంబంలో ఆర్థిక సంక్షోభం ముదురుతున్న తరుణంలో, బాధితులు ప్రభుత్వ జోక్యం కోరుతూ నిరసన బాట పట్టారు.

### రియల్ ఎస్టేట్ వ్యాపారమే అసలు మోసం

అక్షర చిట్ఫండ్ సంస్థ ప్రజల నుంచి వసూలు చేసిన డబ్బును రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడి పెట్టినట్లు అనేక ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం, కరీంనగర్ వంటి ప్రాంతాల్లో వందల ఎకరాల భూములను కొనుగోలు చేసి, సంస్థ లాభాలను పెంచేలా యాజమాన్యం వ్యూహాలు రచించిందని తెలుస్తోంది. పెట్టుబడిదారుల డబ్బు తిరిగి ఇచ్చేందుకు మార్గం లేకుండా పోవడంతో, ఈ స్కాం పెద్ద ఎత్తున బహిర్గతమవుతోంది.

### భవిష్యత్‌లో ఇటువంటి మోసాలు అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలు అవసరం

చిట్ఫండ్ కంపెనీలు తిరిగి ఇటువంటి మోసాలకు పాల్పడకుండా, ప్రభుత్వం మరింత కఠిన చట్టాలను తీసుకురావాల్సిన అవసరం ఉంది. లక్షలాది మంది ప్రజల నష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, నేరపూరిత ఆర్థిక మోసాలను అరికట్టేందుకు ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజల కష్టార్జితాన్ని గాలిలో కలిపిన సంస్థ యాజమాన్యాన్ని తక్షణమే అరెస్టు చేసి, బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ స్కామ్‌లో నిజమైన నిందితులు ఎవరు? బాధితుల డబ్బు తిరిగి రావాలంటే ఏం చేయాలి? ప్రభుత్వం ఈ అంశంపై ఎలాంటి చర్యలు తీసుకుంటుంది?ఏ ఈ ప్రశ్నలకు సమాధానాలు లభించే వరకు బాధితుల పోరాటం కొనసాగనుంది.

మహా పత్రిక
ANN తెలుగు

# ఖమ్మం చెత్తకుప్పల నుంచి హరిత స్వర్గం

## మియావాకి అద్భుతం!

■ లెగసీ వేస్ట్ తొలగింపు .. మియావాకి అడవిగా మారుతున్న ఖమ్మం

■ ప్రాజెక్టును పరిశీలించిన నగర మేయర్

**ఖమ్మం - మహా:** ఖమ్మం నగర పర్యావరణ అభివృద్ధిలో మైలురాయిగా నిలిచే అద్భుత యజ్ఞం సాకారమవుతోంది. గతంలో చెత్తతో నిండిన డంపింగ్ యార్డు ఇప్పుడు పచ్చదనంతో కళకళలాడుతున్న హరితవనంగా మారుతోంది. ఈ ప్రాజెక్ట్‌ను సమీక్షించేందుకు ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునకొల్లు నిరజా సోమవారం సందర్శించారు.

### చెత్తకుప్పల మధ్య నుంచి సుందర వనానికి మార్పు!

నగర అభివృద్ధిలో విప్లవాత్మక చర్యగా, గతంలో డంపింగ్ యార్డులో పేరుకుపోయిన 80,000 టన్నుల లెగసీ వేస్ట్‌ను బయోమైనింగ్ ద్వారా పూర్తిగా తొలగించారు. 7 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని సమతలపరచి, ఖమ్మం నగరానికి ఊపిరిపోసే మియావాకి ఫారెస్ట్ ప్లాంటేషన్ కోసం సిద్ధం చేశారు.

### 10 వేల మొక్కల లక్ష్యం - సహజ అడవిని తలపించే హరిత ప్రాంగణం

ఈ ప్రాజెక్ట్ కింద మొత్తం 10,000 నుంచి 12,000 మొక్కలను నాటేందుకు ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే 7,000 మొక్కలు నాటివేసి, వాటికి పాదులు ఏర్పాటు చేసి, కర్రలు కట్టి ప్రత్యేక సంరక్షణ చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజూ నీరు పోసి, మొక్కల పెరుగుదలపై నిత్యం పర్యవేక్షణ జరుగుతోంది.



### పచ్చదనం పుష్పించే నగరం


**ఈ** మొక్కలు ఇప్పుడు పెరిగి, పూలు, కాయలు తెచ్చినందుకు మేయర్ గారు సంతోషం వ్యక్తం చేశారు. చెత్తకుప్పలుగా మారిన స్థలం ఇప్పుడు పచ్చదనంతో కళకళలాడుతుండటం ఖమ్మం నగర పర్యావరణ అభివృద్ధికి కీలక ఘట్టంగా నిలుస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అధికారులు, ఎన్విరాన్మెంట్ ఇంజినీర్, మున్సిపల్ అధికారులు పాల్గొని, ప్లాంటేషన్ అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. మున్ముందు మరింత పచ్చదనం పెంపొందించేలా కొత్త ప్రణాళికలు రూపొందించనున్నట్టు అధికారులు తెలిపారు.

# శాసన సభలో మిర్చి రైతుల సమస్యలపై చర్చించాలి



**వైరా - మహా:** మిర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పై అసెంబ్లీలో చర్చ చేయాలని అందుకు ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులు చోరవ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు సూచించారు. పతనమైన ధర తో మిర్చి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని, ఆహార పంటల జాబితాలో మిర్చి పంట చేర్చి, మిర్చి క్వింటా కు రూ 25 వేల రూపాయలు మద్దతు ధర నిర్ణయించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి అని, ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి అని ఉభయ సభల్లో తీర్మానం చేయాలి అని డిమాండ్ చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు రైతు సంఘాల ఆధ్వర్యంలో మిర్చి రైతులు సమస్యలు పై వినతి పత్రాలు అందించామని అన్నారు. మిర్చి రైతుల సమస్యలు పై అసెంబ్లీలో చర్చ చేయాలని కోరారు.

# సింగరేణి మండలంలో పర్యటించిన రాములు నాయక్



**కారేపల్లి, మహా:** సింగరేణి మండలంలోని పలు గ్రామాల్లో వైరా మాజీ శాసనసభ్యులు రాములు నాయక్ సోమవారం పర్యటించారు. కారేపల్లి క్రాస్ రోడ్ నందు మాణిక్యారాం మాజీ ఎంపిటిసి శివరాత్రి పార్వతి అచ్చయ్యల కుమారుడు వివాహం ఇటీవల జరగగా నూతన వధూవరులు నవీన్, జ్యోతి లను స్వీట్ తినిపించి ఆశీర్వదించారు. వెంకటియా తండా గ్రామానికి చెందిన బాణోత్ భాస్కర్ అనారోగ్యంతో ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు ఆయను పరామర్శించారు సీతారాంపురం మాజీ సర్పంచ్ బాణోత్ మారు, సక్రు ల కుమారుడి వివాహ రిసెప్షన్ హాజరై నూతన వధూవరులు పవన్, తేజస్వి లను ఆశీర్వదించారు. అనంతరం ఎర్రబోడు గ్రామానికి చెందిన నర్సింగ్ సత్యనారాయణ, కళమ్మ ల కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై నూతన వధూవరులు ప్రశాంత్, శ్రీ అఖిల లను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు భూక్య రంగారావు, మాలోత్ కిషోర్, కురసం సత్యనారాయణ, నాయకులు పర్సా పట్టాభిరామరావు, అడపా పుల్లారావు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి




**ముదిగొండ మార్చి 17 మహా :** కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిహెచ్సి వైద్యాధికారి అంకం అరుణాదేవి అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా ముదిగొండలో వైద్యశాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 17 నుండి 30 వరకు కుష్టు వ్యాధిపై ఆశ సిబ్బంది గ్రామాలలో సర్వే నిర్వహించాలన్నారు. సర్వేకు గ్రామ ప్రజలు సహకరించాలని ఆమె చెప్పారు. కుష్టు వ్యాధిపై ఇంటింటి సర్వే పకడ్బందీగా చేయాలన్నారు. చర్మంపై మచ్చలు ఏర్పడితే వైద్యులను సంప్రదించాలన్నారు. లెప్రసి వ్యాధిని ఎండిట్ ద్వారా నివారించొచ్చన్నారు. మైక్రో బ్యాక్టీరియాలేప్రీ అనే సూక్ష్మ క్రిములు ద్వారా సక్రమించే వ్యాధిన్నారు. వ్యాధిగ్రస్తులకు శరీరం పోలిపోయి రాగి, రంగు మచ్చలు ఏర్పడి, స్పర్శ లేకపోవడం, పాదాలు, చేతులు తిమ్మిర్లు అంటి లక్షణాలు ఉంటాయని వైద్యాధికారి అంకం అరుణాదేవి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ మధుసూదన్ రావు, సూపర్వైజర్ లత, స్టాఫ్ నర్స్ నాగరాజుకుమారి, ఫార్మసిస్ట్ సత్యవతి, ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డిబోయిన రామారావు, వైద్య సిబ్బంది శ్రీలక్ష్మి, రత్నకుమారి, మమత, రాణి పాల్గొన్నారు.

# శభాష్ సారూ!



**నేలకొండపల్లి, మార్చి 17 మహా :** వేసవి తీవ్రత వలన ప్రజలు ఇక్కట్లు పడుతున్నారు...మరి పక్షులు ఎవరికి చెప్పుకోవాలి...అందుకే తమ వంతుగా.. సామాజిక బాధ్యతగా వాటి ఆహారం, తాగునీరు కోసం ప్రత్యేకంగా గూడు ఏర్పాటు చేసి ఆదర్శంగా నిలస్తున్నారు.. నేలకొండపల్లి మండల కేంద్రం కు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు టి.గోవిందరావు తన ఇంటి మేడ పైన...పక్షుల కోసం ప్రత్యేకంగా బాక్స్ను ఏర్పాటు చేశారు. పక్షులకు తినే చిరుధ్యాన్యాల కోసం ఒక బాక్స్... అందులోనే మరో బాక్స్ లో తాగునీటిని ఏర్పాటు చేశారు. పక్షులకు, మూగజీవాలకు వేసవి లో తాగునీటి సమస్యను తీర్చేందుకు ఇంటి మేడ పైన గూడు ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయుడు గోవిందరావు పేర్కొన్నారు. ఈ విషయం తెలిసి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయుడు ను శభాష్ అంటూ ప్రసంశించారు. మరి ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 7670849296

# ఆయకట్టును ఆదుకోండి సారూ!


**నేలకొండపల్లి, మార్చి 17 మహా :** నందిగామ కత్తువ ఆయకట్టు లోని చివరి భూములకు సాగునీరు అందించి ఆదకోవాలని పలువురు రైతులు అధికారులను వేడుకున్నారు. మండలం లోని సదాశివాపురం, పాతకొత్తూరు, నేలకొండపల్లి గ్రామాలకు చెందిన పంట పోలాలను మండల అధికారులు సోమవారం పరిశీలించారు. ఎండుతున్న పంట పొలాలను పొలం గట్ల పై నడుస్తూ...బురదను దాటుకుంటూ వెళ్లి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. రైతులతో ప్రత్యేకంగా మాట్లాడారు... మరో రెండు తడుల నీటిని అందిస్తే తప్ప పంట చేతికి రాదని రైతులు అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ జె.మానిక్రావ్, ఎంపీడీఓ యం.యర్రయ్య లు మాట్లాడారు... ప్రభుత్వం ప్రకటించిన వారబంధీ విధానం ద్వారా వచ్చే నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. నీటిని ఎక్కడా కూడ వృధా చేయవద్దని పేర్కొన్నారు. రైతులు క్రమ పద్దతిలో నీటిని వినియోగించుకుని పంట దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ కో ఏఈ కె.రామారావు, ఇరిగేషన్ ఏఈ నరేష్, ఏఈవో అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
18-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

## అదనపు కలెక్టర్ లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, మార్చి -17, మహా:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ లు ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ ప్రజల అర్జీల పరిష్కారంలో అలసత్వం ప్రదర్శించరాదని, గ్రీవెన్స్ లో అందించిన ప్రతి దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బి. ఆదెమ్మ గ్రామంలో సర్వే నెంబర్ 231 లో ఎకరం 3 గుంటల భూమి తన భర్త పేరు మీద ఉన్న భూమికి, తన ఆడపడుచు నకిలీ పత్రాలు సృష్టించి అక్రమంగా పాసు బుక్కు తీసుకున్నారని, తమ భూమి తమకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేయగా, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం దొరన్ననగర్ కు చెందిన జి. నరేష్ తన భార్య కు సెప్టెంబర్ నెలలో ప్రెగ్నెన్సీ కన్ ఫార్మ్ అయిందని, మా మధ్య కొన్ని గొడవలు జరుగడం వల్ల తన అనుమతి లేకుండా 5 నెలల గర్భవతికి వారి కుటుంబ సభ్యులు అబార్షన్ చేయించారని, దీనిపై తగిన చర్యలు తీసుకొని చట్టరీత్యా కేసులు నమోదు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎంహెచ్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కల్లూరు మండలానికి చెందిన కే. సత్యవేణి బిఎస్సీ బి.ఎడ్ చేసానని తనకు కంప్యూటర్ ఆపరేటింగ్ వచ్చని, తనకు ఏదైనా ఉద్యోగం కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన ఎస్.కే. హసీన బ్లాక్ నెంబర్ 30 ఎఫ్ 2 లో నివాసం ఉంటున్నానని, ఇంటిలో షాట్ సర్క్యూట్ జరిగిందని, ఇల్లు మొత్తం బూడిద అయిందని, తనకు పరిహారం అందించి సాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో 16రోజుల పండుగ వేడుకలు

**కారేపల్లి, మహా:** శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నామస్మరణతో దేవాలయ ప్రాంగణమంతా దద్దరిల్లింది. సోమవారం మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించి ఈ నెల రెండో తేదీన శ్రీ పోతులూరి గోవిందమాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి ప్రతిష్టలు జరగ్గా స్వామివారి 16 రోజుల పండుగను శాస్త్రోకంగా ఆలయ అర్చకులు అనంతోజు తిరుమలాచార్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన విఘ్నేశ్వరుడు ఆంజనేయస్వామి శంకరుడు నవగ్రహాలకు ప్రత్యేక అలంకరణలు చేసి పూజల నిర్వహించారు అనంతరం స్వామివారి దంపతులను ప్రత్యేక అలంకరణలు చేసి పంచామృత అభిషేకాలు సంప్రోక్షణ యాగశాల ఉద్వాసన తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు తుమ్మోజు రామమూర్తి వేములూరి కోటాచారి అద్దంకి వీరభద్రాచారి పోలోజు రామాచారి అనంతారపు వెంకటాచారి పోలోజు నరసయ్యచారి పోలోజు ఉపేంద్రచారి మోడీపల్లి వెంకటాచారి కాపర్తి వెంకటాచారి పాలిక లింగయ్య కొమ్ము ఉపేందర్ తోపాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా షాదిఖానా.. పట్టించుకోని అధికారులు



**కారేపల్లి, మహా:** కారేపల్లి మండల కేంద్రంలో జామే మసీద్ పక్కన నిర్మించిన షాదిఖాన భవనం గత వైరా ఎమ్మెల్యేగా ఉన్న బానోత్ మదన్ లాల్ బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో 2018లో 35 లక్షల వ్యయంతో నిర్మించగా ఇప్పటివరకు నిరుపయోగంగా మిగిలి ఉంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తక్షణమే షాదికాన ఉపయోగపడేలా భవనాన్ని వాడుక లోకి తేవాలని గతంలో కూడా చాలాసార్లు అధికారులకి మొరపెట్టుకున్న. పట్టించుకోలేదని భవనం చుట్టూను పిచ్చి చెట్లతో అపరిశుభ్రతగా ఉందని జిల్లా మైనార్టీ నాయకులు, కారేపల్లి గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు ఎస్కే గౌసుద్దీన్ అధికారులను కోరారు. షాది ఖానా భవనాన్ని వాడుకలోకి తెస్తే ఇఫ్తార్ విందుకు, పెళ్లిళ్లకు ఫంక్షన్స్ కు ఉపయోగపడుతుందని వారు అన్నారు.



## ఉపరాష్ట్రపతికి ధన్ ఖడ్‌కు ఎంపీ రవిచంద్ర పరామర్శ

**ఖమ్మం , మార్చి, 17, మహా:** ఇటీవలే అనారోగ్యానికి గురై విశ్రాంతి తర్వాత కోలుకుని పార్లమెంట్ కు హాజరైన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహచర ఎంపీలతో కలిసి సోమవారం పరామర్శించారు. పార్లమెంట్ ఆవరణలోని రాజ్యసభ ఛైర్మన్ ఛాంబర్లో ఈ మేరకు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. ప్రజలు, దేవుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవడం పట్ల ఎంపీ రవిచంద్ర ఆనందం వ్యక్తం చేశారు. మరింత కాలం ప్రజా సేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతిని కలిసి పరామర్శించిన వారిలో తెలంగాణకు చెందిన భాజపా ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ కూడా ఉన్నారు.

## ఖమ్మం మధ్య గేటు వద్ద అండర్ పాస్‌కు రైల్వే మంత్రి హామి



**ఖమ్మం, మార్చి, 17, మహా:** ఖమ్మం నగరంలోని రైల్వే మధ్య గేటు సమస్యకు శాశ్వత పరిష్కారానికి హామీ లభించింది. ఈ మేరకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సోమవారం పార్లమెంటులో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ ను కలిసారు. మధ్య గేటు ప్రాధాన్యత, వ్యాపార, వాణిజ్య సంబంధాలు, రెండు పట్టణ ప్రాంతాల కలయిక తదితర అంశాలపై ఆయన రైల్వే మంత్రికి సోదాహరణంగా వివరించారు. ఎంపీ రవిచంద్ర విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన మంత్రి మధ్య గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణం పై సాధ్యాసాధ్యలను పరిశీలించాలని రైల్వే ఉన్నతాధికారులకు సూచించారు. ఖమ్మం మధ్య గేటు సమస్య పై సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు ఎంపీ రవిచంద్ర కృతజ్ఞతలు తెలిపారు. అంతకు ముందు రైల్వే శాఖ పై రాజ్యసభలో జరిగిన చర్చలో ఎంపీ రవిచంద్ర మధ్య గేటు సమస్యను ప్రముఖంగా ప్రస్తావించారు. కమాన్ బజార్, గాంధీ చౌక్ ప్రాంతాల మధ్య వ్యాపార, వాణిజ్య సంబంధాలకు ప్రధాన మార్గమైన ఈ గేటు గడిచిన నాలుగు నెలలుగా మూసి ఉంచడం వల్ల వ్యాపార లావాదేవీలు స్థంబించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

## కోదండరాముని కుంభాభిషేకానికి మంత్రి తుమ్మలకు ఆహ్వానం



**సత్తుపల్లి, మార్చి 17: మహా:** మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో ప్రతిష్టింపబడిన శ్రీ కోదండరామ స్వామి ఆలయం 60 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా షష్టిబ్ది , మహా కుంభాభిషేక మహోత్సవా వేడుకలు 07/04/2025 సోమవారం నిర్వహించనున్నారు. ఈ వేడుకకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును తమ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసి దేవాలయ మహోన్నత కార్యక్రమానికి హాజరవ్వాలని కిష్టారం ఆలయ కమిటీ ఉడతనేని అప్పారావు, రావి నాగేశ్వరరావు,నరుకుల్ల అప్పారావు, మాజీ సర్పంచ్ విష్ణువర్ధన్, కొలపనేని ధనుంజయ్ పలువురు సభ్యులు కోరారు.

మహా పత్రిక

ANN తెలుగు

# 48 ఫోన్లు రికవరీ

## వివరాలు వెల్లడించిన అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్



**ఖమ్మం - మహా:** పోగొట్టుకున్న 48 మొబైల్ ఫోన్లను సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ ద్వారా ట్రాక్ చేసి బాధితులకు అప్పగించినట్లు అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ తెలిపారు. బాధితులు పోగొట్టుకున్న/చోరీకి గురైన మొబైల్ ఫోన్ ను సి ఈ ఆర్ ఐ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయడంతో మొబైల్ ఫోన్ ట్రాక్ చేసిన ఐటి సెల్ బృందం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచనలతో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో యజమానులకు అడిషనల్ డీసీపీ చేతుల మీదుగా అప్పగించారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ...సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్ విధానంతో సుమారు 7 లక్షల విలువ గల 48 ఫోన్లను ట్రేస్ చేసి, నిజమైన యజమానులకు అప్పగించినట్లు తెలిపారు. ఒక్కొక్క మొబైల్ ఫోన్ లక్ష యాబై వేల నుండి 10 వేల రూపాయలు ఖరీదు గల ఫోన్లను ట్రాక్ చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఇప్పటికే 680 మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్నట్లు పోర్టల్ ఫిర్యాదులు నమోదు కాగా 582 ఫోన్ల ట్రాక్ ను గుర్తించి 290 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుత జీవన శైలిలో మొబైల్ ఫోన్ అత్యంత కీలక పరికరం అయ్యిందని, ఏదైనా సమాచారం తెలుసుకోవాలన్న....నగదు లావాదేవీలు చేయాలన్న మొబైల్ ఫోన్ పైనే ఆదారపడేంతగా ప్రాదాన్యం సంతరించుకుందని అన్నారు. మొబైల్ ఫోన్ ఎక్కడైనా పోగొట్టుకున్న /చోరికి గురైతే పరిస్తితి ఎలా ఉంటుందో ఊహించనవసరం కష్టమేనని అన్నారు. పోయిన ఫోన్ లను వెతికి పెట్టడానికి పోలీస్ యంత్రాంగం ఇప్పటికే పలు రకాల సాంకేతిక అంశాలను ఉపయోగిస్తుందన్నారు. సెల్ ఫోన్ల రికవరీ లో కీలకంగా వ్యవహరించిన ఐటి సెల్ నోడల్ ఆఫీసర్ ఏసీపీ వెంకటేశ్, ఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుల్ హెమనాథ్, కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుల్ శ్రీను ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## అంగరంగ వైభవంగా లింగమంతుల జాతర



**నేలకొండపల్లి, మార్చి 17 మహా:** మండలం లోని ఆరెగూడెం గ్రామంలో లింగమంతులు జాతర సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తులు భక్తిశ్రద్ధలతో జాతర ను అత్యంత వైభవంగా జరిపారు. దేవాలయంలో ప్రత్యేక బోనాలు సమర్పించారు. ఆటా, పాటలతో సందడి చేస్తూ.. బోనాల ఊరేగింపు నిర్వహించారు. లింగా...ఓ లింగా నినాదాలు గ్రామంలో హెూరెత్తించాయి. ఈ సందర్భంగా మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాట్లాడారు...లింగమంతుల జాతర సాంప్రదాయాలను ప్రతిబింబించే గొప్ప వేడుక అన్నారు. ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో ఆనందజీవితం ను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**ముదిగొండ మహా:** ఈనెల 21 నుండి ఏప్రిల్ 2 వరకు జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షలు నిర్వహించేందుకు మండలంలోని అన్ని ఏర్పాట్లతో,సర్వం సిద్ధం చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి డి రమణయ్య సోమవారం ప్రకటనలో తెలిపారు. మండలంలోని 15 హైస్కూల్స్ నందు 450 మంది పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులు ఉన్నారని ఆయన పేర్కొన్నారు.పదవ తరగతి పరీక్షలకు ఐదు సెంటర్స్ ను ఏర్పాటు చేశామని,వల్లభి, బాణాపురం,ముత్తారం,ముదిగొండ,మేడేపల్లి హైస్కూల్స్ లలో పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయని ఎంఈఓ డి రమణయ్య తెలిపారు.విద్యార్థులంతా ఆయా పాఠశాలల హెచ్ఎంలు సమయపాలన పాటిస్తూ పరీక్ష సెంటర్లకు చేరుకొని పరీక్షలు బాగా రాయించి 100% ఉత్తీర్ణత సాధించాలని ఆయన కోరారు.

## టీకాల పై ప్రతీ ఒక్కరికి అవగాహన ఉండాలి



**నేలకొండపల్లి, మార్చి 17 మహా:** టీకాల పై ప్రతీ ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ వైద్యాధికారి డాక్టర్.ఆర్. శ్రావణ్ కుమార్ సూచించారు. జాతీయ టీకాల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువ కేంద్రం, ప్రజ్వల యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన వకృత పోటీలలో ప్రతిభచూపిన ఎస్.కె.రిజ్వానా, ద్వితీయా బహుమతి బీ. సౌజన్య లు/సాధించారు. వీరికి బహుమతి ప్రధానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు...చికిత్స కంటే నివారణ ముఖ్యమని అన్నారు. అవగాహన ద్వారా ముందుగానే టీకాలు వేయించుకోవటం వలన రోగాల బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరెడ్డి, హెల్త్ సూపర్వైజర్ బీ. వీరన్న, దేవయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్.ఎన్.శ్రీనివాసరావు, డాక్టర్ నారాయణస్వామి, వెంకన్న, వెంకటరాజం, ప్రజల యువజన సంఘం అధ్యక్షుడు చింతమళ్ల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ యాదవ సంఘం ఏర్పాటు





**నేలకొండపల్లి, మార్చి 17 మహా:** పట్టణ శ్రీ కృష్ణ యాదవ సంఘం నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీ ఎన్నిక జరిగింది.అధ్యక్షుడు గా మన్నె కృష్ణారావు, గౌరవ అధ్యక్షుడు గా నాగేశ్వరరావు, కె.శ్రీను, డైరెక్టర్స్ గా కొండ ఉపేందర్, మేట్టెల నరేష్, గూటి తిరపతిరావు, రేపాకుల శివ, సోమనబోయిన వెంకన్న, కురాకుల సంపత్, మన్నె శ్రీను, మల్లపోయిన సత్యనారాయణ, చిలకల ఉపేందర్, పి.అంజి, దాసరి ఉదయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటి ని సంఘం పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన కమిటి పలు తీర్మానాలు అమోదించారు. ఈ కార్యక్రమంలో సంఘం పెద్దలు కురాకుల నాగేశ్వరరావు, గొలుసు రవి. మన్నె లింగరావు, మన్నె రవి, ఉపేందర్, వెంకన్న, సత్యనారాయణ, వినోద్,

## నేడు ముదిగొండ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం

**ముదిగొండ మహా:** మండల కేంద్రమైన ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం మంగళవారం నిర్వహించినట్లు హెచ్ఎం కంభంపాటి శాంతికుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈవార్షికోత్సవానికి జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ,ఏఎంఓ కె రవికుమార్ ముఖ్యఅతిథిలుగా హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు.విశిష్ట అతిథులుగా కొక్కుల తాహశీల్దార్ సునీతఎలిజిబెత్,సీఐ ఓ మురళి, ఎంపిడిఓ ఎస్ శ్రీధర్ స్వామి,విద్యాశాఖ అధికారి డి రమణయ్య,బాణాపురం,చిరుమర్రి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఇవి రామిరెడ్డి ఎన్వికె ప్రసాద్,పద్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు చెరుకూరి జనార్ధన్ రావు,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ఎం రాణి హాజరవుతారని ఆమె చెప్పారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**మహా భద్రాచలం:** భద్రాచలం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 70 మంది విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రిని ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి , ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల.మురళి చేతుల మీదుగా అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థినుల కోసం తమ వంతు సహకారం అందిస్తూ విద్యార్థులు చదువు కోసం ప్రోత్సహిస్తున్న ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు.అలాగే ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ,ప్రతి విద్యార్థినీ జీవితంలో 10వ తరగతి ఉత్తీర్ణత అతిముఖ్యమని, విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వంటిదని విద్యార్థులు చదివే క్రమంలో ఒత్తిడికి గురికాకుండా ఇష్టపడి ప్రణాళికతో చదివితే విజయం మీ సొంతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.రమా , ఉపాధ్యాయునిలు ఉపాధ్యాయులు ట్రస్ట్ సభ్యులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు కోమటిరెడ్డి చైతన్య , జిలకర నాగరాజు,బూరం .నవీన్ , బి .సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రాచలం ముత్యాల తలంబ్రాలు ఇంటి వద్దకే

## ఆర్టీసీ లాజిస్టిక్స్ అద్భుత సేవ

**సత్తుపల్లి రూరల్, మార్చి 17, మహా:** భద్రాచలం శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి భక్తులు స్వయంగా హాజరుకాలేకపోయిన వారు కూడా భద్రాచల ప్రభువుల పవిత్ర అనుగ్రహాన్ని పొందే అపూర్వ అవకాశం సిద్ధమైంది! తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) లాజిస్టిక్స్ విభాగం భక్తుల కోసం ఓ ప్రత్యేక సేవను ప్రారంభించింది. కేవలం రూ.151 మాత్రమే చెల్లించి భద్రాచల ముత్యాల తలంబ్రాలను స్వగృహానికే అందించుకునే అవకాశాన్ని కల్పించింది.

### భక్తులకు విశేషమైన శుభవార్త

సీతారాముల కళ్యాణానికి భక్తులు వేలాదిగా తరలివస్తారు. అయితే కొందరు భక్తులు వ్యక్తిగత కారణాల వల్ల స్వయంగా భద్రాచలానికి వెళ్లలేకపోతారు. అటువంటివారికోసం టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక సేవను అందుబాటులోకి తెచ్చింది. సత్తుపల్లి డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి సోమవారం ఈ పవిత్ర సేవను ప్రారంభించారు. డిపో కార్యాలయంలో కరపత్రాలను విడుదల చేసి, తొలి బుకింగ్‌ను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భద్రాచలం సీతారాముల కళ్యాణానికి వెళ్లలేని భక్తులు కూడా ఆ పవిత్ర అనుభూతిని పొందాలనే సంకల్పంతో ఈ ప్రత్యేక సేవను ప్రారంభించాం. భక్తులందరూ అధిక సంఖ్యలో ఈ అవకాశాన్ని వినియోగించుకుని భద్రాచల ప్రభువు అనుగ్రహాన్ని పొందాలని కోరుకుంటున్నాం." ఈ మహత్తర అవకాశాన్ని భక్తులందరూ సద్వినియోగం చేసుకోవాలి! ఈ విశిష్ట కార్యక్రమం భక్తులందరికీ ఎంతో మంగళకరం. సత్తుపల్లి డిపో పరిధిలోని రామభక్తులు పెద్ద ఎత్తున ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ యు. రాజ్యలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పి. విజయశ్రీ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్. సాహితి, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్.కే. మునీర్ పాషా, కార్యాలయ సిబ్బంది బాబురావు, టైపిస్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### పవిత్ర ముత్యాల తలంబ్రాల విశేషతలు

- రెండు ముత్యాలతో కూడిన తలంబ్రాలు బుకింగ్ చేసుకున్న భక్తుల ఇంటి వద్దకే పంపబడతాయి.
- భద్రాచలం ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా ఈ తలంబ్రాలు ప్రత్యేకంగా ప్రసాదంగా సిద్ధమవుతాయి.
- భక్తులు ఎక్కడి నుంచైనా బుకింగ్ చేసుకోవచ్చు - ఇంటి వద్ద నుంచే ఈ పవిత్ర ప్రసాదాన్ని స్వీకరించవచ్చు.
- ఇది భద్రాచలం సీతారాముల అనుగ్రహ స్వరూపంగా భక్తుల గృహాలకు చేరుతుంది.

### ఎక్కడ, ఎలా బుకింగ్ చేసుకోవాలి

భక్తులు తమ ప్రాంతానికి అనుగుణంగా ఈ కింది నంబర్లను సంప్రదించి ముత్యాల తలంబ్రాలను బుక్ చేసుకోవచ్చు.

**సత్తుపల్లి డిపో:** మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఎస్.కే. మునీర్ పాషా - 9154298585
విలేజ్ బస్ ఆఫీసర్ కిన్నెర ఆనందరావు - 9866619189

**ఇతర ప్రాంతాల భక్తులకు..**
సత్తుపల్లి: 9154298594
అశ్వరావుపేట: 9494232424
కల్లూరు: 8688972823
వి.ఎం. బంజర: 7382858372
అన్నపురెడ్డిపల్లి: 9701573644

## ఆదివాశీలు వ్యవసాయ రంగంలో వెనకబడి ఉన్నారు



**మహా భద్రాచలం:** అనేక సంవత్సరాలనుండి పోరాటం చేసి సాధించుకున్న పోడు భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ డిమాండ్ చేసారు . అన్ని రంగాలతో దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పుకునే ప్రభుత్వాలు ఆదివాసుల అభివృద్ధిలో చిత్తశుద్ధి చూపించటం లేదని విమర్శించారు . వ్యవసాయ ఆధారిత దేశంలో ఆదివాసులు వ్యవసాయ రంగంలో వెనుకపడే ఉన్నారని, ఆదివాసులు భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించకపోవటమే ప్రధాన కారణం అన్నారు . కేవలం వర్ష ఆదారిత పంటలే పండిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించలేక ఇబ్బంది పడుతున్నారని అన్నారు . ఆదివాసులు భూములకు సాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించడంద్వారా సంప్రదాయ పంటలతో పాటు వాణిజ్య పంటలు పండించే అవకాశం ఉంటుందని తద్వారా ఆదివాసుల వ్యవసాయ రంగంలో అభివృద్ధి చెందటంతోపాటు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని అన్నారు . ఇప్పటికయినా ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు . ఈ కార్యక్రమంలో మురళి కృష్ణ , రాముడు , దుర్గరావు , ముత్యాలు , వెంకటేశ్వరరావు , లక్ష్మణుడు తదితరులు పాల్గొన్నారు

## లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయానికి భూమి పూజ



**చింతకాని, మహా:** మండల పరిధిలోని పందిళ్ళపల్లి పరిసర ప్రాంతం ఖమ్మం - బోనకల్ ప్రధాని రహదారి ప్రక్కన లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి సోమవారం అసోసియేషన్ ప్రెసిడెంట్ రామ సహాయం నరేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యకలాపాలు పందిళ్ళపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఖమ్మం నుండి పందిళ్ళపల్లి వరకు శరవేగంగా అభివృద్ధి జరుగుతున్న నేపథ్యంలో లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పందిళ్ళపల్లి వద్ద ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఇనుకుళ్ళ నాగసూరారెడ్డి, జనరల్ సెక్రెటరీ చంద్ర శేఖర్ ,జాయింట్ సెక్రెటరీ కొండపరెడ్డి రవీందర్ రెడ్డి, ట్రెజరర్ పోటు రామచంద్ర, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ మీటు అనిల్ కుమార్ , పోటు వెంకటేష్ ,సంగుభట్ల సుమన్ రెడ్డి, బోడ రాజేష్, మేటు అనిల్ కుమార్ , ఇనుకుళ్ళ సీతారాం రెడ్డి ,చల్లా భద్రారెడ్డి, మధిర శ్రీనివాసరెడ్డి, పందిళ్ళపల్లి మాజీ ఎంపీటీసీ ఓర్సు వీరభద్రం చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లింగం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**చింతకాని, మార్చి 17 (మహా):** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మరియు ఆర్థిక విద్యుత్ ప్రణాళికా శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రెండు లక్షల 49 వేల రూపాయల చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం అందజేసినారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు అన్న పోగు తిరుపతిరావు కు 51500 రూపాయలు, కొల్లి వెంకటేశ్వర్లు 35 వేల రూపాయలు, జొన్నలగడ్డ మల్లికార్జున్ రావు 39000 ,ఆలస్యం భూషమ్మ 35 వేల రూపాయలు, వంకాయలపాటి గోవిందరావుకు 47 వేల రూపాయలు, పడిశాల త్రివేణి 22,500, తోటకూరి జగన్ కు 19,000 వేల రూపాయల చెక్కులను అందజేసినారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, కాంగ్రెస్ నాయకులు గురిజాల జయకుమార్ గార్లపాటి కాంతారావు, గంధం కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మల్లు భట్టి విక్రమార్కకి కృతజ్ఞతలు తెలియజేసినారు.



## శాసన మండలి లో ఉపాధ్యాయ వాణి వినిపిస్తా



**మధిర మార్చి 17 మహా:** ఖమ్మం–నల్గొండ– వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా గెలుపొందిన అనంతరం మొదటిసారిగా ఖమ్మం జిల్లాకు విచ్చేసిన పి ఆర్ టి యు ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి సోమవారం ఎర్రుపాలెం మండలం జమలాపురంలోని వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకొని అనంతరం మధిరకు విచ్చేసిన సందర్భంగా మధిర టీవీఎం పాఠశాల ఆవరణలో వారిని పి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం నల్గొండ వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను ఆదరించి గెలిపించిన ఉపాధ్యాయులు, అధ్యాపకులకు గెలుపు కోసం కృషి చేసిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులగం దామోదర్ రెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యలమద్ది వెంకటేశ్వర్లు, ఆర్.రంగారావు జిల్లా మాజీ అధ్యక్షులు మోత్కూరు మధు, మండల విద్యాశాఖాధికారి వై ప్రభాకర్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్.బ్రహ్మ రెడ్డి రాష్ట్ర బాధ్యులు పుట్లూరి వెంకట రెడ్డి వెంకటేశ్వరరావు, మదార్, కృష్ణారెడ్డి మధిర మండల అధ్యక్ష,ప్రధానకార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి, పోలెసుధాకర్ జిల్లా బాధ్యులు రవి కుమార్, కొమ్ము శ్రీనివాసరావు బివిఆర్, కోటజయరాజు కొలగాని ప్రసాదరావు, పిల్లి నరసింహారావు, అప్పారావు జమీర్, జ్యోతి, పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



**ఇల్లెందు, మార్చి17, మహా:** విద్యార్థులు సమయాన్ని సద్విని యోగం చేసుకొని బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎస్ ఐ నాగుల్ మీరా ఖాన్ తెలిపారు.మండల పరిధి లోని సుభాష్ నగర్ ప్రభుత్వ హై స్కూల్ లో పదోవ తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో అయిన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు పదోతరగతి అత్యంత కీలకమైందని అన్నారు.పట్టుదలతో చదవి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు.

## ఇల్లందు వాసులకు గౌతమి స్వర్ణనంది అవార్డులు




**ఇల్లెందు మార్చి17, మహా:** విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ, కే ఎన్ డి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ మెయిన్ హాల్ చిక్కడపల్లిలో సోమవారం అవార్డులు అందుకున్నారు. ఉగాది పురస్కారాలు 2025లో భాగంగా తమ తమ రంగాల్లో విశిష్ట సేవలందిం చినందుకు జాతీయస్థాయి గౌతమి నంది అవార్డును ఇల్లందువాసులు శివశక్తి దండ సారయ్య (సారిక), డాన్స్ మాస్టర్ కడారి వెంకటేష్, లాయర్ కీర్తి కార్తిక్ లకు నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా అవార్డును అందుకున్న ఇల్లందు వాసులు దండు సారయ్య (సారయ్య), కడారి వెంకటేష్, కీర్తి కార్తిక్ మాట్లాడుతూ తాము చేసిన సేవలను గుర్తించి గౌతమీ స్వర్ణ నంది అవార్డును అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దైవజ్ఞ శర్మ, కే ఎన్ డి సంస్థ అధ్యక్షులు కోటేశ్వరమ్మ, కార్యదర్శి ఎస్.వి.ఆర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ల

## మున్సిపాలిటీలో వేగవంతంగా ఇంకుడు గుంతలు

**ఇల్లెందు మార్చి 17, మహా:** మున్సిపాలిటీ లో ఇంకుడు గుంతల ఏర్పాటు వేగవంతమైంది.ఇందులో భాగంగా సోమవారం కమిషనర్ శ్రీకాంత్ 24 వార్డులోని అంగన్ వాడి కేంద్రం లో వున్న ఇంకుడు గుంతను పరిశీలించారు.ఈ సందర్భంగా అయినా మాట్లాడుతూ మున్సిపల్ ప్రత్యేక అధికారి విద్య చందన ఆదేశాల మేరకు ఇల్లందు మున్సిపాలిటీ లో ఇంకుడు గుంతలను తీసే ప్రక్రియ వేగ వంతం చేసినట్లు తెలిపారు.



# స్త్రీ టీ స్టాల్ ప్రారంభించిన ఎమ్మెల్యే





**కారేపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేసిందని వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ అన్నారు. మహిళా ఉన్నతి–తెలంగాణ ప్రగతి అనే నినాదంలో భాగంగా ఇందిరా మహిళా పథకం సింగరేణి మండల (సెర్ప్) విజేత మహిళా సమైఖ్యా అందజేసిన రుణంతో వెన్నెల గ్రామ సమైక్య, పెద్దమ్మ తల్లి ఎస్ హెచ్ జి గ్రూపు సభ్యురాలు కంచి నాగలక్ష్మికి కేటాయించిన స్త్రీ టీ స్టాల్ ను సోమవారం వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమానికి హాజరైన రాందాసు నాయక్ కు మహిళలు ఘన స్వాగతం పలికి హారతులు పట్టారు. స్త్రీ టీ స్టాల్ ను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలంగా ఉంటేనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగవుతుందని ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పిస్తుందన్నారు. అన్ని రంగాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. గత 10 సంవత్సరాలుగా ప్రజలను పట్టించుకోని వారు నేడు పనిచేసుకుంటూ ప్రజల నీరాజనాలు పొందుతున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు పసలేని విమర్శలు చేస్తున్నారన్నారు. మహిళల కోసం ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేసి మరొక కొత్త ఆర్థిక సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సింగరేణి మండలం ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు పనిచేస్తున్నారని, సింగరేణి మండల మహిళా మణుల కోసం ఇంకా ఎంత నిధుల కేటాయిస్తావని ఎమ్మెల్యే అడగగా, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకాన్ని సింగరేణి మండలం లో మహిళలకు అందజేసే వరకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని ఏపీఎం పేర్కొన్నారు. రాబోయే బడ్జెట్లో ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతుందని పేర్కొన్నారు. కాగా అంతకుముందు లబ్ధిదారురాలు కంచి నాగలక్ష్మి భర్త కంచి రమేష్ ఇటీవల కాలం మృతి చెందడంతో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ రమేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రమేష్ తో ఉన్న సానిహిత్యాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీలు చైతన్య, పగడాల పుష్ప, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు సుహాసిని, గ్రామ సమైక్య అధ్యక్షురాలు ప్రమీల, వివోఏ పాలిక మమత, మండల కాంగ్రెస్ నాయకులు మేదరి టోనీ, గుగులోత్ భీముడు ధారావత్ వినోద్ నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, అడ్డగోడ ఐలయ్య, మల్లెల నాగేశ్వరరావు, తాజుద్దీన్, శ్రీను రెడ్డి, గౌస్ పాషా, తోగర శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 19న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి




**ఇల్లెందు , మార్చి 17, మహా:** ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీ ఐ టి యు ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ లో భాగమైన 18000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని రాష్ట్ర బడ్జెట్లో ఆశ రంగానికి నిధులు పెంచాలని ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తిచేసిన ఆషాలను ప్రమోషన్ కల్పించాలని డిసెంబర్ 10న శాఖ కమిషనర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆదివారం పండగలకు సెలవుల ఉత్తరువు జారీ చేయాలని ఏఎన్సీ , పీఎన్సీ తదితర టార్గెట్లు రద్దు చేయాలని ,50లక్షల ఇన్స్యూరెన్స్ సౌకర్యంకల్పించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు పారితోషికంలో సగం పెన్షన్ ఇవ్వాలని గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని ఆశాలకు పూనం క్లాత్ తో కూడిన యూనిఫామ్ ఇవ్వాలని 2021 జూలై నుండి ఆరు నెలల పిఆర్సి ఏరియర్స్ చెల్లించాలని 2022 నుండి 24 సంవత్సరాల లెప్రసీ సర్వే పెండింగ్ అలవెన్సులు చెల్లించాలని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశాలకు రెస్ట్ ఏర్పాటు చేయాలని ఆశాల పని భారం తగ్గించాలని పనులు చేయించకూడదని ఆశలకు డ్యూటీలు వేసే సందర్భంలో వెహికల్ తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేయాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ కోట రవికుమార్ కి అందజేసినట్లు తెలిపారు. మార్చి 19 న కలెక్టరేట్ వద్ద జరిగే దీక్షను ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రకళ విజయ ఆదిలక్ష్మి కమల రాంబాయి రాములమ్మ కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు పరిష్కరించాలి



**ఇల్లెందు , మార్చి17, మహా:** స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఇల్లందు ప్రాజెక్టు నిరసన దీక్ష ను సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఫాతిమా అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఐసిడిఎస్ ను నిర్వీర్యం చేసే పిఎం శ్రీ పథకం మొబైల్ అంగనవాడి సెంటర్స్ ను రద్దు చేయాలని కేంద్రం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయకూడదని అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ కు కోర్టు తీర్పులప్రకారం గ్రాట్యూటీ, పీ ఎఫ్ వర్తింపు పర్మనెంట్ చేయాలని కాంగ్రెస్ మేనిఫెస్టోలో పొందుపరిచిన 18000 వేతనం పిఎఫ్ సౌకర్యం కల్పించాలని మినీ టీచర్స్కు పది నెలల బకాయిలు వేతనాలు చెల్లించాలని వారికి హెల్పర్స్ను నియమించాలని మంత్రి సీతక్క హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచుతూ కొత్త జీవో ఇవ్వాలని ఎలాంటి షరతులు లేకుండా రిటైర్ అయిన వారికి ఆసరా పెన్షన్ అమలు చేయాలని కోరుతూ నేడు రేపు నిరసన దీక్షకు యూనియన్ రాష్ట్ర కమిటీ పిలిపించిందని అందులో భాగంగా ఈరోజు ఇల్లందు ఎమ్మార్వో ఆఫీస్ ముందు నిరసన దీక్ష రేపు కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్ష కార్యక్రమాన్ని జరపతలిపెట్టామని రేపటి కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో తాళ్లూరి కృష్ణ ప్రాజెక్టు కార్యదర్శి కల్లేపల్లి మరియా సిహెచ్ రాంబాయి ఆలేటి సంధ్యా బత్తుల దేవేంద్ర సుభద్ర వనజ సోమలక్ష్మి దేవమణి దీప్తి దయావతి ఆంధ్రజ్యోతి యాకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కూసుమంచిలో ట్రాఫిక్ ఫీవర్

## రహదారులపై ఇష్టానుసారంగా వెలుస్తున్న అక్రమ దుకాణాలు

- మోటార్ సైకిల్ వాహనాదారులకు, ప్రజలకు ఇక్కట్లు
- మెయిన్ రోడ్ ఆక్రమిస్తు వెలుస్తున్న షాపులు..
- పట్టించుకుని ఆర్ అండ్ బీ అధికారులు



**కూసుమంచి మార్చి 17, మహా:** ఖమ్మం-సూర్యపేట రహదారి.. మండల కేంద్రం.. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు చేసే ప్రాంతం.. వేలాది మంది ప్రజలు తమ అవసరాల కోసం వచ్చే గ్రామం.. అదే మన కూసుమంచి మండల కేంద్రం.. నాలుగు రహదారులకు చౌరస్తాగా, నాలుగు మండలాలకు కేంద్రంగా.. మూడు జిల్లాలకు సెంటర్ ప్రాంతంగా ఉన్న ఏకైక మండల కేంద్రం "కూసుమంచి".. ఇలాంటి మండల కేంద్రంలో నాలుగు లైన్ల రోడ్డు, సెంట్రల్ లైటింగ్ తో అద్భుతంగా నిర్మాణం చేసినప్పటికి ట్రాఫిక్ తీవ్ర సమస్యగా మారింది.. రహదారి పక్కనే గల ఖాళీ స్థలాల్లో అక్రమంగా కొంత మంది దుకాణాలు ఏర్పాటు చేయడంతో మోటర్ సైకిల్, పాదాచారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఎక్కడైనా రోడ్డు పక్కనే స్థలం ఉంటే ఎవరైనా ఏమి చేస్తారు? బాగా విశాలముగా ఉన్నది అని వాడుకొనుట లేదా పార్కింగ్ కోసం వాడతారు కానీ కూసుమంచి గ్రామంలో రూట్ సపరేట్. మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు విస్తరించి ఉన్నది. దాదాపు రెండు కిలోమీటర్లు పైగా ఉండే ఈ రోడ్డు ఇరువైపులా సహజంగా ఎన్నో షాపులు విస్తరించి ఉన్నాయి. వాస్తవానికి మెయిన్ రోడ్డులో ఎవరి షాపు ముందు ఉన్న ఖాళీ స్థలాన్ని వాళ్ళు ఉపయోగించుకోవడానికి చూస్తారు. దీనికి బదులు షాపు యజమానులు తోపుడు బండ్లకు, హోటల్స్ కు, చిన్న చిన్న బడ్డీ కొట్లు పెట్టుకోవడానికి అద్దెకిస్తున్నారు. వాళ్లది కానీ మెయిన్ రోడ్డు ని ఇతరులకు అద్దెకిచ్చి ఆదాయం సంపాదిస్తున్నారంటే ఈ వ్యాపారస్తుల తెలివితేటలు చూసి నోటి మీద వేలేసుకోవాల్సిందే కూసుమంచి ప్రజలు. పట్టణంలో ఉన్న ఈ మెయిన్ రోడ్డు చాలా విశాలంగా ఉంటుంది కానీ ప్రస్తుతం ఒక బస్సు వెళితే దాని పక్కన ఇంకొక బైక్ కూడా సౌకర్యంగా వెళ్లలేని దుస్థితి నెలకొన్నది. దీనికి కారణం మెయిన్ రోడ్డు పక్కనే ఉన్న షాపు యజమానులు, బిల్డింగ్ ఓనర్స్, రోడ్డును పూర్తిగా ఆక్రమించేశారు. ఈ రోడ్డును ఒక్కసారి పరిశీలిస్తే విషయం అందరికీ అర్థం అవుతుంది.పట్టణంలో ఉన్న ఆక్రమణలు నిర్మూలించాల్సిన ఆర్ అండ్ బి, మండలాధికారులు నిద్ర నటిస్తున్నారు. ఆర్ అండ్ బి ఏ ఈ, మండల అధికారులు రోజు కూసుమంచి సెంటర్లో తిరుగుతుంటారు. కానీ ఇవేవీ వారికి కనిపించకపోవడం విడ్డూరంగా ఉంది. ఎప్పుడైనా ఏదైనా యాక్సిడెంట్ అయితే రోడ్డు చిన్నదిగా ఉంది అందుకే ఆక్సిడెంట్ అయ్యింది అని చెప్పేవారే కానీ రోడ్డు ఆక్రమణలు తొలగించేవారు లేకపోవడం విచారకరం. పట్టణ శివారులో కొత్తగా ఏర్పాటు అయినా బైపాస్ రోడ్డు పూర్తయిన తర్వాత పట్టణంలో మెయిన్ రోడ్డు విస్తరణ జరుగుతుందని అందరూ ఆశించారు. గత ఎన్నికల సమయంలో మెయిన్ రోడ్డు విస్తరణ కార్యక్రమాన్ని చేపడితే పట్టణ ప్రజలు ఓట్లు పోతాయేమోనని గత ప్రభుత్వం ఆలోచించింది. అందుకే ఆ విస్తరణ వాయిదా వేశారు. కానీ కొత్త ప్రభుత్వం వచ్చి ఇంతకాలం అయినా పట్టణ అభివృద్ధి గురించి ఏ మాత్రం పట్టింపు లేక ప్రణాళిక లేకుండా ఉన్నారని స్థానికులు వాపోతున్నారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో విశాలమైన రోడ్డు, పట్టణ హైకానిక్ చిహ్నాలు ఏర్పాటు చేస్తూ ఇది మా ఊరు అని సగర్వంగా చెప్పుకునే పరిస్థితి అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ఉన్నప్పటికీ కూసుమంచి విషయానికొస్తే అది జరగడం లేదు. ఇక కూసుమంచి మారేది ఎప్పుడు? అని పట్టణానికి దూరంగా ఉన్న నివసిస్తున్న వాసులు వాపోతున్నారు. వేసవి సెలవులకు ఇతర పండుగలకు దూర ప్రాంతాల నుండి స్వగ్రామానికి వచ్చిన పట్టణవాసులకి తరతరాలుగా కూసుమంచి ఇలానే ఉంది. ఇక కూసుమంచి మారదు అనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. కూసుమంచి మెయిన్ రోడ్డులో డ్రైనేజీలు ఆక్రమించుకొని ఈ రోడ్డు భాగాన్ని వాడుకున్నందుకు అద్దె ప్రాథమికంగా 20 వేల రూపాయలు పైనే కానీ తక్కువలో లేదు. ఇలా షాపు యజమానులు అక్రమంగా చేస్తున్న ఈ వ్యాపారానికి అధికారుల భయం లేదు అని అంటే ఇందులో అధికారులకు ఎంత అందుతుంది అనే విషయం దేవుడికి తెలియాలి. ఇలాంటి ఆక్రమణ వ్యాపారం వల్ల పట్టణంలో ప్రజలు పార్కింగ్ కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. రోడ్డు విశాలం చేస్తే పట్టణంలో పార్కింగ్ సమస్య పూర్తిగా తొలగిపోతుంది. యాక్సిడెంట్లు జరిగే అవకాశాలు తగ్గిపోతాయి. చూడటానికి పట్టణం చాలా అందంగా కూడా కనిపిస్తోంది. ఇలా రోడ్డు కూడా అద్దెకు ఇస్తూ అడ్డగోలుగా సంపాదిస్తున్నారంటే అధికారుల నిర్లక్ష్యం అర్థం చేసుకోవాలి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పట్టణంలో రోడ్లకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి, ఉన్న రోడ్డుని సక్రమంగా వాడితే చాలు. విస్తరణ సంగతి దేవుడు ఎరుగు అంటున్నారు. ఇక అధికారులు ఏం చేస్తారో వేచి చూద్దాం.

# పాలేరు వారాంతపు సంత ఏ45లక్షలు

**కూసుమంచి, మార్చి 17, మహా:** కూసుమంచి మండల పరిధిలోని పాలేరు గ్రామంలో నిర్వహించే వారాంతపు సంతకు వేలం పూర్తయింది. సోమవారం ఎంపీవో రామచంద్రరావు, పంచాయతీ కార్యదర్శి హరీష్ ఆధ్వర్యంలో వేలం నిర్వహించారు. కూసుమంచి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన బజ్జూర్ ఉపేందర్ రెడ్డి అనే వ్యక్తి 45 లక్షల 16 వేలకు పాట పాడి పాలేరు సంతను దక్కించుకున్నాడు. గత ఏడాది రూ. 37.60 లక్షలకు ఉపేందర్ రెడ్డి కి పోగా, ఈ ఏడాది 8లక్షల 10వేలు అధికంగా వచ్చింది. ఈ ఏడాది కూడా అతనే పాటను దక్కించుకున్నాడు.



ఉదయం 11 గంటల లోపు 19 మంది సభ్యులు ఒక్కొక్కరు లక్ష రూపాయలు డిపాజిట్ చెల్లించి, రసీదు పొందారు. తొలుత 25 లక్షలతో ప్రారంభించి మధ్యాహ్నం 12 గంటల లోపు రూ. 45,16000 వేలకు ధర పలికింది. అత్యధికంగా వేలం పాడిన బజ్జూర్ ఉపేందర్ రెడ్డి పాలేరు సంతనం దక్కించుకున్నట్లు. కూసుమంచి స్పెషల్ ఆఫీసర్ ఎంపీఓ రామచందర్ రావు ప్రకటించారు. పంచాయతీ కార్యదర్శి హరీష్, గ్రామ పెద్దలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రాయన్నపేట గ్రామంలో సిపిఎం ప్రచారం



**బోనకల్,మహా:** మండలంలోని రాయన్నపేట గ్రామంలో సోమవారం సిపిఎం ఇంటింటి ప్రచారం నిర్వహించింది. ఏప్రిల్ నెల రెండు నుండి ఆరో తారీకు వరకు తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరంలో జరుగుతున్న సిపిఎం జాతీయ మహాసభల గురించి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికుల సమస్యలపై అనేక పోరాటాలు చేస్తున్నామని వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, మాజీ ఎంపీపీ చిట్టిమోదు నాగేశ్వరరావు,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, సోషల్ మీడియా కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిడికి గురి కావొద్దు



**సత్తుపల్లి, మార్చి17: మహా:** పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఎర్రగడ్డ (హైదరాబాద్) మానసిక వైద్యశాల వైద్య నిపుణురాలు డాక్టర్. రాగిణి సోమవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. అధిక శాతం మార్కుల సాధనలో భాగంగా కొందరు విద్యార్థుల్లో ఓ రకమైన ఆందోళన సహజం. ఈ క్రమంలో శారీరకంగా, మానసికంగా అలసిపోయి ఆందోళన చెందుతారు. పరీక్షల సమయంలో మానసిక స్థితి బాగుండాలి .ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. మానసికంగా ధైర్యంగా ఉన్నప్పుడు మైండ్ చురుగ్గా పనిచేస్తుంది. తద్వారా మంచి ఫలితాలను సాధిస్తారు. మానసిక ఆందోళన, ఒత్తిడి దూరం చేసుకుని స్వేచ్ఛగా పరీక్షలు రాస్తే ఆశించిన విజయం సొంతం చేసుకోవచ్చని డా .రాగిణి పేర్కొన్నారు.

# కార్మికులకు జీవో నెం. 64తో తీరని నష్టం

**కారేపల్లి, మహా:** ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీ వేజ్ వర్కర్ల కు జీవో నెం. 64 తీరని నష్టం కలిగిస్తుందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధు అన్నారు. డైలీ వేజ్ వర్కర్ల వేతన సమస్య, శాశ్వత ఉద్యోగులు గుర్తింపు పై సోమవారం సమ్మెను నిర్వహించారు. ఉసిరికాయపల్లి, రేలకాయలపల్లి, మేకలతండా అశ్రమపాఠశాలలో వర్కర్లు చేస్తున్న నిరసన కార్యక్రమాలకు బీ.మధు సంఘీభావం ప్రకటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డైలీ వేజ్ వర్కర్లకు నష్టం కలిగించే అసంబద్ధ జీవో 64 ను రద్దుచేయాలన్నారు. మెనూ పెంచటంతో కార్మికులపై పని భారంగా పెరిగిందని ఈదశలో కార్మికుల సంఖ్య పెంచటం, కార్మికులకు వేతనాల పెంపు వంటి చర్యలు చేపట్టాల్సిఉండగా జీవో 64 అమలుతో గత వేతనాలలో సగం వేతనాలు మాత్రమే కార్మికులు పొందుతున్నారన్నారు. కలెక్టర్ గెజిట్ ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో హాస్టల్ డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) జిల్లా అధ్యక్షులు బమ్మెల అనంతరాములు, నాయకులు ధారావత్ మతఅ, బానోత్ నంద్యా, పొడుగు కఅష్ణ, బోడ సారంగిని, బానోత్ రంగ్య, బాదావత్ వీరు, మాలోత్ సూర్య, నాగమ్మ, నాగేశ్వరరావు, కబీరు, స్వరూప, గోపి, బుచ్చయ్య, వెంకటమ్మ, నెహ్రూ తదితరులు ఉన్నారు.



FOLLOW: @ANNTELUGU
18-3-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
MAHA PATRIKA
మహా పత్రిక
ANN తెలుగు

## 64 గ్రాముల బంగారు ఆభరణాలు రికవరీ



**మహా భద్రాచలం:** ఈనెల 9న భద్రాచలం లోని ఇందిరా మార్కెట్ లో ఒక మహిళా మెడ లోంచి 64 గ్రా ముల బంగారు గొలుసులు ఎత్తుకెళ్లిన దొం గలను భద్రాచలం పోలీసులు పట్టుకున్నారు.వారి వద్ద నుంచి 64 గ్రాముల బంగారు గొలుసులను పోలీసులు స్వాదీనం చేసుకున్నారు.దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. చాకచక్యంగా వ్యవహరించి దొంగలను పట్టుకున్న భద్రాచలం సీఐ బి రమేష్, ఎస్సై బి రామకృష్ణ, కానిస్టేబుల్స్ సిహెచ్ రామారావు, డి లక్ష్మ ణ్, బి సతీష్, హెూంగార్డ్ పి తిరుపతి లను భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ అభినందించారు.

## బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుల నామినేషన్ ల స్వీకరణ



**కొత్తగూడెం, మార్చి 17, మహా:** బీజేపీ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులఎన్నికల ప్రక్రియ లో భాగంగా జిల్లా కార్యాలయం లో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజ మౌళి జిల్లా లోని అధ్యక్షులకు మరియు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లకు పోటీ పడే వారి నుండి నామినేషన్ లు స్వీకరించారు. నామినేషన్ లు వేసిన వారిలో మాజీ జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,ప్రస్తుత జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్,సీనియర్ నాయకులు భూక్యా సీతారామ్ నాయక్,సోమసుందర్,ఆకుల నాగేశ్వరావు,శ్రీనివాస రెడ్డి,వెంకట్ రెడ్డి తదితరులు నామినేషన్ వేసినారు. అనంతరం జిల్లా రిటర్నింగ్ అధికారి రాజ మౌళి మాట్లాడుతు దేశంలో ఏ రాజకీయ పార్టీ లో లేని విధంగా ఒక్క బీజేపీ పార్టీ లోనే జిల్లా అధ్యక్షుల ఎన్నిక జరుగుతుందని అన్నారు. పోటీ చేసిన ప్రతి ఒక్కరికి కొన్ని సార్లు అనుకున్న పదవులు రాకున్నా కేవలం దేశం కోసం సమాజం కోసం పని చేసే నాయకులు కార్యకర్తలు ఉన్న పార్టీ బీజేపీ అని అన్నారు.బీజేపీ లో పని చేసే ప్రతి ఒక్కరికి మంచి భవిషత్ ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,పోడియం బాలరాజ్,ముస్కు శ్రీనివాస రెడ్డి,పానిశెట్టి వెంకటేశ్వర్లు,పైడిపల్లి రావేందర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్,గాంధీ,శ్రీధర్,ప్రసాద్,రమేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం



**నేలకొండపల్లి, మార్చి 17 మహా :** కాంగ్రెస్ పార్టీతోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఆ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యాక్షుడు బోయిన వేణు పేర్కోన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... తెలంగాణ లో బడుగు బలహీన వర్గాలకు నేడు చారిత్రాత్మక దినం అన్నారు. 42 శాతం రిజర్వేషన్ల కల్పించాలని బిల్లును చట్ట సభలో అమోదంతో సామాజిక న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. బిల్లు విషయంలో బీఆర్ఎస్, బీజేపీ లు కలిసి రాకపోతే బీసీ సామాజిక వర్గం ఆ పార్టీలను ఎప్పటికీ క్షమించదని అన్నారు. వెంటనే కేంద్రం కూడ బీసీ బిల్లును అమోదించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీజేపీ నాయకులకు చిత్తశుద్ది ఉంటే 42 శాతం రిజర్వేషన్లు బిల్లు కు మద్దతు తెలపాలని డిమాండ్ చేశారు.

## రైతన్న ను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం




**కామేపల్లి మార్చి17 (మహా ):** తెలంగాణ రాష్ట్రంలో రైతు సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గోండపర్తి గోవిందరావు అన్నారు. మండల పరిధిలోని తాళ్ళగూడెం గ్రామంలో రైతు సంఘం కామేపల్లి, కారేపల్లి ఉభయ మండలాల మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు సంక్షేమ పథకాలు అందుతాయి అనుకొని ఓటేస్తే మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను పరిష్కరించటం లో విఫలం చెందినట్లు పేర్కొన్నారు.

# భద్రాచలం వైభవంపై రాజ్యసభలో ప్రస్తావన

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కేంద్రం తీర్చాలి: ఎంపీ వద్దిరాజు రవిచంద్ర



**ఖమ్మం - మహా:** భారత రాజ్యసభ వేదికగా సోమవారం జరిగిన బడ్జెట్ చర్చలో తెలంగాణ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర భద్రాచల రామాలయం విశిష్టతను గంభీరంగా ప్రస్తావించారు. "రఘుపతి రాఘవ రాజారాం..." అంటూ భక్తి పరవశంతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, భద్రాచలాన్ని కేవలం ఒక ఆలయంగా కాకుండా, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకగా గుర్తించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని ఉద్దేశించి అన్నారు. భద్రాచలం ఆలయ అభివృద్ధికి తగిన నిధుల కేటాయించకపోవడం బాధాకరం అని పేర్కొంటూ, ఈ పవిత్ర ఆలయాన్ని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైల్వే మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం గల నిర్లక్ష్యాన్ని ఎంపీ రాజ్యసభ వేదికగా గట్టిగా ప్రశ్నించారు. దక్షిణ మధ్య రైల్వే ఆదాయంలో 48% వరకు తెలంగాణ నుంచే సమకూరుతున్నప్పటికీ, రైల్వే అభివృద్ధిలో రాష్ట్రానికి తగిన ప్రాధాన్యం ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఖాజీపేట రైల్వే స్టేషన్‌ను ప్రత్యేక డివిజన్‌గా ప్రకటించి, దాని సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. మేడ్చల్, మల్కాజిగిరి స్టేషన్ల పునరుద్ధరణ పనులు నెమ్మదిగా సాగుతున్నాయని, వీటిని వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రయాణీకుల సౌకర్యాల పెంపుకు నిధుల అవసరం. తెలంగాణలోని ప్రయాణీకులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, రైల్వే మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని ఎంపీ వెల్లడించారు. ఖమ్మం స్టేషన్‌లో మూడో ప్లాట్‌ఫామ్ నిర్మాణంతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం గమనించి తక్షణమే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. కాజీపేట-విజయవాడ, మణుగూరు- కాజీపేట ప్యాసింజర్ రైళ్లను తిరిగి నడిపించడంతో పాటు, కొల్హాపూర్-మణుగూరు ఎక్స్‌ప్రెస్ రైలును పునరుద్ధరించాలని కోరారు. సిర్పూర్ కాగజ్ నగర్ నుండి హైదరాబాద్‌కు కొత్త రైలు సర్వీస్ ప్రవేశపెట్టాలని, కరీంనగర్-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను నిజామాబాద్ వరకు పొడిగించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు.

### రైల్వే ఆసుపత్రుల సేవలు మెరుగుపరచాలి

ఆయుష్మాన్ భారత్ పథకం కింద రైల్వే ఆసుపత్రులకు తగిన ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీ ప్రస్తావించారు. లాలాగూడ, విజయవాడ రైల్వే ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించి, రైల్వే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. రైల్వే ఆసుపత్రుల ఆధునికీకరణ కోసం కేంద్రం తక్షణమే నిధులు కేటాయించాలన్నారు.

### తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కేంద్రం తీర్చాలి

తెలంగాణ ప్రజల ప్రయాణ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర రైల్వే మౌలిక సదుపాయాలను మెరుగుపరిచే చర్యలు తక్షణమే తీసుకోవాలని ఎంపీ ఉద్వేగంగా ప్రసంగించారు. ప్రయాణీకుల కోసం తగిన సౌకర్యాలు కల్పించడంతో పాటు, భద్రాచలం రామాలయ అభివృద్ధికి తగిన నిధులను కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "జై తెలంగాణ, జై హింద్" నినాదంతో తన గంభీర ప్రసంగాన్ని ముగించారు.

# పండితాపురం సంత 2.42కోట్లు...

**కామేపల్లి,మార్చి 17, మహా:** ఖమ్మం జిల్లా, కామేపల్లి మండల పరిధిలోని పండితాపురం గ్రామంలో గల శ్రీకృష్ణ ప్రసాద్ పశువుల సంత వేలం రికార్డ్ స్థాయిలో నిలిచింది. పండితాపురం గ్రామానికి చెందిన భూక్య వీరన్న(మల్లి బాబు యాదవ్ వర్గం)సంవత్సరం కాలానికి రూ రెండు కోట్ల 42 లక్షల 30వేలు(2,42,30,000) పాట పాడి కైవాసం చేసుకున్నాడు. సంత ఆవరణంలో ప్రత్యేక అధికారి జి రవీందర్ అధ్యక్షతన ఖమ్మం డిఎల్పివో రాంబాబు ఆధ్వర్యంలో సోమవారం వేలంపాటను నిర్వహించారు. పండితాపురం గ్రామానికి చెందిన భూక్య వీరన్న, బానోతు లక్ష్మా, బోడ శ్రీను లు ముగ్గురు ఒక్కొక్కరు రూ 35 లక్షలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొన్నారు.ఈనెల 13 గురువారం పంచాయతీ అధికారుల సమక్షంలో వేలంపాట నిర్వహించగా ప్రభుత్వ మద్దతు ధర రాకపోవడంతో పాటను రద్దు చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం పాట నిర్వహించారు. గత పాట నిలిచిన నుండి రెండు కోట్ల 35 లక్షల 70,వేలు(2,35,70,000) నుండి పాట ప్రారంభమైంది. ఇద్దరు వ్యక్తుల మధ్య పోటీ నెలకుని చివరికి భూక్య వీరన్న, 2,42,30, 000లకు పాట పాడి కైవసం చేసుకున్నాడు. ప్రభుత్వ మద్దతు ధర 2,420,1540 ఉండటంతో హెచ్ పాట రావడంతో భూక్య వీరన్న కు సంత నిర్వహణ బాధ్యత అప్పగించనున్నట్లు డి ఎల్ పి వో రాంబాబు తెలిపారు. పాట అనంతరం పాటలో మూడో వంతు నగదును పాట దారుడు భూక్య వీరన్న చెల్లించాడు. సంత వేలంపాటలో ఎలాంటి లాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సింగరేణి సిఐ తిరుపతిరెడ్డి కామేపల్లి ఎస్సై సాయికుమార్ ఏఎస్ఐ వెంకటరత్నం ఆధ్వర్యంలో



పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవోలు జీవీఎస్ గుప్తా, ప్రభాకర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శంకర్, వివిధ మండలాల కార్యదర్శులు, కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.